RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్బ్ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి176 పేజీలు 04గురువారం11 డిసెంబర్2025

## కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

మన సాక్షి గొంతుక డెస్క్ రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం ఆర్టీసీలో 810 ఎలక్ట్రి బస్సులు పరుగులు పెడుతున్నాయి. ఇందులో జంట నగరాల పరిధిలో 300కు పైగా బస్సులు తిరుగుతున్నాయి. జనవరి చివరి నాటికి మరో 175 ఎలక్ట్రి బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అత్యాధునిక 'పీఎం ఈ-డ్రైవ్' పథకం కింద అతి త్వరలో ఏకంగా 2,800 కొత్త ఎలక్ట్రి బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది




## యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి




మన సాక్షి గొంతుక డెస్క్ టీ హబ్‌లో బుధవారం జరిగిన గూగుల్ స్టార్టప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. హైదరాబాద్ కేవలం స్టార్టప్ హబ్‌గా ఎదగడమే కాదు.. ఆ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని కోరుకుంటున్నానన్నారు. హైదరాబాద్ నుంచి కనీసం వంద స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి.. అంటే కనీసం బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలుగా ఎదగాలి.. 2034 నాటికి వాటిల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి అని ఆకాంక్షిస్తున్నానన్నారు. అందుకోసం రాష్ట్రంలో ఒక మంచి ఎకోసిస్టమ్‌ను సృష్టించాలనుకుంటున్నామని చెప్పారు.

# ఆటో డ్రైవర్లతో కలిసి మహాధర్నా చేస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ వచ్చే బడ్జెట్‌లో ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమానికి నిధులు కేటాయించాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. లేదంటే ఫిబ్రవరిలో రాష్ట్రంలోని ఏడు లక్షల మంది ఆటో డ్రైవర్లతో కలిసి హైదరాబాద్‌లో మహాధర్నా చేస్తాం. రేవంత్ ప్రభుత్వాన్ని గల్లా పట్టి నిలదీస్తాం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు. కాంగ్రెస్ అధికారం కోసం అలవికాని హామీలిచ్చి, విద్యార్థులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలను నమ్మిం చి నెత్తిన మొండి చెయ్యి పెట్టిందని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.




## ఇంగ్లిష్ రాకపోతే రాష్ట్రాన్ని నడిపించట్లేదా

మన సాక్షి గొంతుక డెస్క్ ఇంగ్లిషు మాట్లాడే అమెరికా కూడా చైనాపై ఆధారపడిందని, ఒక గంటసేపు చైనా సప్లైలు ఆపితే అమెరికా అల్లాడిపోతుందని అన్నారు. చైనాకు అమెరికా చాలా అప్పుపడిందని, కానీ, అక్కడ ఇంగ్లిషు మాట్లాడరని గుర్తు చేశారు. వర్సిటీలో చాలామంది విద్యార్థులు ఇంగ్లిషు రాదని బాధపడుతుంటారని, ఇంగ్లిష్ రాకపోవడం పెద్ద విషయం కాదని చెప్పారు. తాను రెండేళ్లుగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నానని, కావాలంటే ఇంగ్లిషులో మాట్లాడేవాళ్లని 10 మందిని పెట్టుకొని మాట్లాడమని చెబుతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.






## నేడే తొలి విడత పంచాయతీ పోలింగ్

మన సాక్షి గొంతుక డెస్క్ మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగనుండగా, మధ్యాహ్నం 2 తర్వాత ఓట్ల లెక్కింపుతో పాటు ఉప సర్పంచ్ ఎన్నిక జరుగుతుంది. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓటర్లు ఎక్కడున్నా సొంతూరులో ఓటు హక్కు ఉంటే తప్పకుండా వెళ్లి సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు




## 1000 కోట్ల భారీ నష్టం

మన సాక్షి గొంతుక డెస్క్ కేవలం వారం రోజుల్లోనే ఢిల్లీలోని వివిధ వ్యాపార రంగాలు దాదాపు రూ.1000 కోట్ల నష్టాన్ని చవిచూశాయని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ఆందోళన వ్యక్తం చేసింది.ఇండిగో ఎయిర్ లైన్స్ కు చెందిన సుమారు 900 మంది ఉద్యోగులు ఒకేసారి సెలవు పెట్టడం.. దాని ఫలితంగా అనేక విమానాలు రద్దు లేదా ఆలస్యం కావడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణం.



## 10 వేల మందికి పైగా పదోన్నతులు

మన సాక్షి గొంతుక డెస్క్ పంచాయతీరాజ్ శాఖ గతంలో ఎన్నడూ లేని విధంగా 10 వేల మందికి పైగా పదోన్నతులు కల్పించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిగా ఉద్యోగుల సాధకబాధకాలు తనకు తెలుసన్నారు.తన శాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులకు ఏం చేయగలనని మొదటి నుంచి ఆలోచించానన్నారు. ఉన్నతాధికారులను అడిగితే తీసుకురావాల్సిన సంస్కరణలు చాలా ఉన్నాయని అన్నారు. ఒక ప్రమోషన్ వస్తే ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుందన్నారు. వారు మరింత ప్రభావవంతంగా పని చేస్తారన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా



మన సాక్షి గొంతుక న్యూస్ : మామిడిగూడెం : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట్ మండలం లోని మామిడిగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి అయినటువంటి భూక్యా, సౌజన్య, తిరుపతి స్థానికుడిగా మంచి పట్టు ఉన్న వ్యక్తి అలాగే ఊరి యొక్క సమస్యలన్నీ కూడా తెలిసిన వ్యక్తి ప్రతి ఇంటికి వెళ్లి అందరిని పేరుపేరునా పిలిచే వ్యక్తి అలాంటి వ్యక్తి మామిడిగూడెం సర్పంచిగా గెలిస్తే మామిడిగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుంది అని అక్కడి ప్రజలు ఆకాంక్ష సొంత ఊరును అభివృద్ధి చేయాలి అనే లక్ష్యంతో మామిడిగూడెం గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా భూక్యా, సౌజన్య, తిరుపతి పోటీ చేస్తున్నారు భూక్యా సౌజన్య, తిరుపతి మాట్లాడుతూ ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని మేము పుట్టిన ఊరికి ఏదైనా మంచి చేయాలనీ కోరికతో మీ ముందుకు వస్తున్నానని మా యొక్క లక్ష్యం మా ఉరి అభివృద్ధి అని దయచేసి నన్ను మీ యొక్క కుటుంబ సభ్యుడిగా భావిస్తూ మామిడిగూడెం గ్రామ ప్రజలు అందరు కూడా మాపై నమ్మకంతో నన్ను సర్పంచ్ గా గెలిపిస్తారని ఆశిస్తున్నా అని అన్నారు మామిడిగూడెం గ్రామ ప్రజలు అందరూ కూడా మీ అమూల్యమైన ఓటు ను ఉంగరం గుర్తుకు వేసి అత్యధిక మెజారిటి ఓట్లతో గెలిపించగలరని వారు కోరారు

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సతీష్ రెడ్డికి సిపిఐ సంపూర్ణ మద్దతు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 10 హైదరాబాద్ బోడలదిన్నె గ్రామపంచాయతీలో సర్పంచిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగాల సతీష్ రెడ్డికి సిపిఐ పార్టీ తన సంపూర్ణ మద్దతు నిస్తుందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ప్రకటించారు.బుధవారం నాడు బోడలదిన్నె గ్రామంలోని వివిధ వార్డులలో పర్యటిస్తున్న సందర్భంగా.... వారు మాట్లాడుతూ... గత దశాబ్ద కాలముగా బోడల దిన్న గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజల తలలో నాలుక గా ఉంటూ, తనదైన రీతిలో గ్రామంలో అందరికీ అందుబాటులో ఉంటూ సామాజిక కార్యక్రమాలలోనూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న యువనేత సతీష్ రెడ్డి గెలుపుకి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.బోడల్ దిన్న గ్రామంలో సీతా రామా%శీ%జనేయ స్వామి దేవాలయం నిర్మాణం లాంటి అభివృద్ధి పథకాలు అమలు కావాలంటే సతీష్ రెడ్డి గెలుపు ఎంతో కీలకమని ఆయన గెలిస్తే గ్రామములో అర్హులందరికీ పెన్షన్లు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయని, అందుకు సిపిఐ పార్టీ నిరంతరం చేదోడు వాదోడుగా ఉంటుందని గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రలతో సంయమనంతో అందరూ ఉండాలని ప్రజలు ఎంతో విజ్ఞులని ఎవరికి ఓటు వేయాలో ఇప్పటికే నిర్ణయించుకున్నందున ఇరువర్గాలు తమ తమ ప్రచారాలను శాంతియుతంగా నిర్వహించుకుని బోడలదిన్న ఖ్యాతిని జిల్లా మొత్తం చాటాలని ఆయన కోరారువారి వెంట రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కటికోల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మరోమారు ఆశీర్వదించండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి (రాజేష్ గౌడ్ గండేటి):గ్రామస్తులందరి సహకారంతో గత ఐదు ఏళ్లు తన భర్త ఇంద్రసేనారెడ్డి ఉప సర్పంచ్ గా పనిచేసి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. మరోమారు ఆశీర్వందించండి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని శేరిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బొల్లారం నివేదిత కోరారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారం భాగంగా బుధవారం గ్రామంలో తన మద్దతుదారులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.సర్పంచ్ గా గెలిపించి గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించాలని, ఆమె ర్యాలీ నిర్వహించి ఓటర్ల వద్దకు వెళ్లి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అవకాశం ఇస్తే అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలే తన బలగం గ్రామ అభివృద్ధి చేయమన్నారు. ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసే నాయకులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# పెద్దపల్లిలో రైల్వే అభివృద్ధి,

## సెమీకండక్టర్ పరిశ్రమల కోసం గళమెత్తిన ఎంపీ



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుకన్యూఢిల్లీ: పార్లమెంట్ ప్రశ్నోత్తర సమయంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై కీలక అంశాలను ఎంపీ లేవనెత్తారు. గత రెండు సంవత్సరాలలో అనేక రైల్వే ప్రాజెక్టులు మంజూరైన నేపథ్యంలో, తాజాగా రామగుండం%–%మణుగూరు మధ్య కొత్త రైల్వే లైన్‌కు అనుమతి లభించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ. 4000 కోట్ల నిధులు అవసరమని రైల్వే శాఖ కోరినట్లు పేర్కొన్నారు.అలాగే కుందన్‌పల్లి ప్రాంతానికి దాదాపు రూ. 100 కోట్లు, కున్నారం ఫ్లైఓవర్ మరియు మంథని వంతెన నిర్మాణానికి సుమారు రూ. 80 కోట్ల నిధుల అవసరం ఉందని వివరించారుఈ ప్రాజెక్టులపై స్పష్టమైన టైమ్‌లైన్లు ఏమిటని రైల్వే శాఖను ఎంపీప్రశ్నించారు.దీనికి స్పందించిన రైల్వే మంత్రి అన్ని ప్రాజెక్టుల పనులను త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, లైన్ స్టేటస్ కూడా ఇప్పటికే అప్‌డేట్ అయ్యిందని సభకు తెలియజేశారు.అదేవిధంగా, ఐటి మంత్రిగా పెద్దపల్లి ప్రాంతంలో అత్యాధునిక సెమీకండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని గట్టిగా విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ తెలిపారు. ఈ ప్రాంతంలో ఐటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తే పరిశ్రమల విస్తరణకు, ఉపాధి అవకాశాల పెరుగుదలకు విస్తృత అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.గతంలో తెలంగాణకు రావాల్సిన ఒక సెమీకండక్టర్ ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్‌కు తరలిన అంశాన్ని కూడా సభ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. పెద్దపల్లి ప్రాంత యువత ప్రతిభావంతులని, వారికి స్కిల్ డెవలప్‌మెంట్ అందించి సెమీకండక్టర్ రంగంలో ఉద్యోగాలు కల్పిస్తే భవిష్యత్తు మరింత బలపడుతుందని అన్నారు.ఈ అంశాలపై ప్రభుత్వం తమకు ఒక విపులమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ అందజేసిందని, దానిని పరిశీలించి పార్లమెంట్‌లో విస్తృతంగా చర్చిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. పెద్దపల్లి ప్రాంతంలో సెమీకండక్టర్ ఫెసిలిటీ లేదా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెంటర్ ఏర్పాటు దిశగా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చార



# శానిటేషన్‌లో పనిచేసే మొకద్దాంలనుకొనసాగించండి

## నర్సారీ లో పనిచేసే కార్మికులను కొనసాగించండి

గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుకకార్పొరేషన్ ఏరియా.ఏఐటియుసి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్ర శేఖర్అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ జె అరుణశ్రీ ఏఐటీయూసీ పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్రశేఖర్ బుధవారం అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ జే అరుణశ్రీకి పలు సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో శానిటేషన్ విభాగంలో పనిచేసే పది మందిని నాలుగు డివిజన్ లాకు ఒక జోన్ గా ఏర్పాటు చేసి ఆ జోనుకు ఒక మొక ద్దాంను నియమించడం జరిగింది . అలా పదిమంది పనిచేస్తున్నారు. గత 8 సంవత్సరాల పైగా పనిచేస్తున్నటువంటి వారిని ఇతర పనులకు వాడుకోవడం మానుకోవాలని తక్షణమే వారి స్థానాలకు వారిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అట్లాగే మున్సిపల్ ప్రాంతంలోని నర్సరీలో పనిచేస్తున్నటువంటి నర్సరీ కార్మికులను శానిటేషన్ విభాగానికి పంపియడం సరైన విధానం కాదని వారు గత 20 సంవత్సరాలుగా నర్సరీలో పనిచేస్తున్నారని తక్షణమే వారిని నర్సరీలో కొనసాగించాలని అడిషనల్ కలెక్టర్ ను కోరడం జరిగింది.ర్యాగ్ పిక్కర్ కార్మికులను కూడా ఆదుకోవాలని వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని కోరడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ జె అరుణ శ్రీ స్పందించి ఏఐటీయూసీ ఇచ్చిన వినతి పత్రంలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# 56 వ డివిజన్ చంద్రశేఖర్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీమరమ్మత్తుల తాజామాజీ కార్పొరేటర్ కొమ్మువేణు



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక. రామగుండం.మున్సిపల్ పరిధిలోని స్థానిక 56 వ డివిజన్ చంద్రశేఖర్ నగర్ లో డివిజన్లోని చంద్రశేఖర్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కుండి పగిలిపోవడంతో మట్టి పేరుకుపోయే కుండీలో నా దృష్టికి తీసుకురావడం జరిగింది వెంటనే సమస్యను రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులతో మాట్లాడి అనంతరం వారి సిబ్బందిని పంపించి బ్రేకర్ తో వాటిని తొలగించి (పాతవి) వాటి స్థానంలో కొత్తవి అమర్చడం జరిగిందిఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ కొమ్ము వేణు మాట్లాడుతూ:– డివిజన్లోని సమస్యలను సత్వరమే పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం కోసం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మరియు మున్సిపల్ అధికారుల సహాయ సహకారాలతో 45వ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా టీచర్ ఇద్దరు కోసం మహానిషను కృషి చేస్తామని ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు



# సర్పంచ్, వార్డు అభ్యర్థులకు ఎన్నికల వ్యయంపై అవగాహన

## నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

వెంకటాపురం,డిసెంబర్10మన సాక్షి గొంతుక : గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల వ్యయం, నియమ నిబంధనలు, ఇతర ఎన్నికల ప్రక్రియలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు బుధవారం వెంకటాపురం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి నట్లయితే అభ్యర్థులపై తప్పనిసరిగా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. సమావేశంలో మాట్లాడుతూ అధికారులు 5 వేల లోపు ఓటర్లు కలిగిన పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు గరిష్టంగా ?1,50,000 వరకు, వార్డు సభ్యులు ?30,000 వరకు మాత్రమే ఖర్చు చేయవచ్చని తెలిపారు. వ్యయ వివరాలను తప్పనిసరిగా ప్రొఫార్మా%–%1, ప్రొఫార్మా%–%4 లలో నింపి సమర్పించాలని సూచించారు. ఎన్నికలు ముగిసిన 45 రోజులలోపు ప్రతి అభ్యర్థి తన ఎన్నికల వ్యయ నివేదికను మండల పరిషత్ కార్యాలయానికి అందజేయాల్సి ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు జి.పి. ఎన్నికల పుస్తకాలు కూడా పంపిణీ చేశారు. మండలంలోని ఎన్నికల పరిస్థితిని అధికారులు వివరించారు. మొత్తం 18 గ్రామపంచాయతీలలో 60 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. 166 వార్డుల్లో, 16 వార్డులు ఏకగ్రీవం కాగా, మిగతా 150 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మరికాల గ్రామపంచాయతీ, వెంకటాపురం మేజర్ పంచాయతీలో 7 గురు సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇతర పంచాయతీల్లో బహుముఖ, త్రిముఖ పోటీలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు. మండలంలో మొత్తం 25,336 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు చంద్రశేఖర్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ మానస, మండల పంచాయతీ అధికారి జమ్మిలాల్‌తో పాటు 18 జి.పి.ల నుండి సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు పాల్గొన్నారు.



# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో పిసిసి జనరల్ సెక్రెటరీ గోవిందరావు ప్రత్యేక పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గోవిందరావు కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి, చైర్మన్ గోపాల్ రెడ్డి, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్, అర్చకులు సాయిశివ వారిని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

# గురువారం జరిగే తొలి విడత పంచాయతీపోలింగ్‌కు రంగంసిద్ధం



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 10 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో గురువారం జరిగే తొలి విడత పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ఎలక్షన్ కమిషన్ రాణి కుముదిని విలేకరులకు తెలిపారు. తొలి రెండవ విడతల్లో 890 గ్రామాల్లో ఏకగ్రీవమైనట్లు ఆమె చెప్పారు. ఇప్పటివరకు పోలీసుల తనిఖీల్లో 8 కోట్ల 20 లక్షలు సీజ్ చేసినట్లు ఆమె తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చేపట్టిందని తెలిపారు. 50 వేల మంది సివిల్ పోలీసులు 60 ప్లటున్స్ టీమ్స్ విధుల్లో ఉన్నట్లు ఆమె వెల్లడించారు.

## ఈల గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 5వ వార్డు సభ్యునిగా బండి సుధాకర్ పోటీ చేస్తున్న సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఐదవ వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన వారికి అండగా నిలబడతానని ప్రజలు ఒక్కసారి నాకు అవకాశం కల్పించాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని ఈల గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు,

## అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేత



రాజేంద్రనగర్. మన సాక్షి గొంతుకషంషాబాద్: స్థానికంగా పేరొందిన అమృత చిల్డ్రెన్స్ హాస్పిటల్ చీఫ్ డాక్టర్ సంతోష్ కుమార్‌ను ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజ సందర్భంగా పవిత్ర ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ "అయ్యప్ప స్వామి దయవల్ల అందరికీ ఆరోగ్యం, శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. మా అమృత చిల్డ్రెన్స్ హాస్పిటల్‌లో పిల్లల ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచేందుకు కట్టుబడి ఉన్నాం. ముఖ్యంగా కార్మిక కుటుంబాలకు అవసరమైన చికిత్సల్లో ఎల్లవేళలా సహాయసహకారాలు అందిస్తాం" అని హామీ ఇచ్చారు. అనంతరం ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ "అమృత చిల్డ్రెన్స్ హాస్పిటల్ ద్వారా ఇప్పటివరకు వేలాది కుటుంబాలు లబ్ధి పొందాయి. ఈ సేవా కార్యక్రమానికి అండగా నిలిచిన హాస్పిటల్ యజమాన్యానికి, ముఖ్యంగా డాక్టర్ సంతోష్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ఈ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందాలని, డాక్టర్ సంతోష్ కుమార్‌కు ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు, కార్మిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ మొదటి విడత పోలింగ్ కు అంతా సిద్ధం

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిరియల్ : మంచిర్యాల నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. హాజీపూర్, లక్షెటిపేట, దండేపల్లి, జన్నారం మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నాలుగు మండలాల్లోని 81 పోలింగ్ స్టేషన్లలో విధులు నిర్వహించడానికి 2700 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు ఆయన వెల్లడించారు.

## లేడీ పర్స్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్)హన్మకొండ జిల్లా,ఐనవోలు గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బొల్లెపెల్లి మధుగౌడ్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని నినాదాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల్లో భారీ ర్యాలీతో పాటు ఇంటింటి ప్రచారం చేస్తూ జోరుగా అభ్యర్థి బొల్లెపెల్లి మధుగౌడ్ పై నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొల్లెపెల్లి మధు గౌడ్ మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం కల్పించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,మార్నేని రవీందర్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. నేను అతి చిన్న వయసు నుండే కష్టాలు ప్రజల కష్టాలు చూస్తూ పెరిగినవాన్ని గతంలో ఎంపిటిసిగా పనిచేసిన అనుభవంతో సర్పంచ్ గా పోటీకి సిద్ధమై వచ్చాను. కాంగ్రెస్ పార్టీ పథకాలే నన్ను గెలుపు దిశగా దూసుకుపోతున్నాయి అధిక మెజార్టీతో మా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,మార్నేని రవీందర్ రావు కి అధిక మెజార్టీ ఇచ్చి చూపిస్తానని అన్నారు. లేడీ పర్స్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొల్లెపెల్లి మధుగౌడ్ అని నినాదాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల్లో భారీ ర్యాలీతో లేడీ పర్సు గుర్తుపై ఓటు వేసి బొల్లెపెల్లి మధుగౌడ్ ని గెలిపించాలని ఐనవోలు గ్రామంలోని వాడవాడల లేడీ పర్సు గుర్తుకే మన ఓటు అని భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొల్లెపెల్లి మధు గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సమస్యలను పరిష్కరిస్తా అభివృద్ధి చేసే వారిని గెలిపించండి: కొండకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉండాడి లక్ష్మణ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): గ్రామ సమస్యలను పరిష్కరిస్తా అభివృద్ధి చేసే వారిని గెలిపించండి అని కొండకల్ గ్రామపంచాయతీ అభ్యర్థి ఉండాడి లక్ష్మణ్ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సీనియర్ నాయకుడు కాశీనాథ్ గౌడ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ గా చేసిన అనుభవం ఉన్న వ్యక్తిగా ప్రజలు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అండగా ఉంటూ అభివృద్ధి చేస్తానన్నారు. సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానని అన్నారు ఉంగరం గుర్తుకు ఓటు గ్రామ ప్రగతికి చోటు అంటూ ఆయన మద్దతుదారులతో ప్రచారం నిర్వహించారు పదవులు ఉన్న లేకపోయినా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశానన్నారు అందరూ ఆదరించి గెలిపించాలని కోరారు. ప్రజాసేవ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని ఆయన కోరారు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు ప్రజలు గర్వపడేలా ఉత్తమ పంచాయతీగా గుర్తింపు తీసుకొస్తారని తెలిపారు ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చి దిద్దుతానన్నారు.



## వరంగల్ జిల్లా అధ్యక్షుడు అయ్యూబ్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్): ఇటీవల నూతనంగా వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నియమతులైన వరంగల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అయ్యూబ్ ను బుధవారం 14వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జానీ తేనేటి విందు కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా 14వ డివిజన్ తూర్పాటి సులోచన సారయ్య. సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ విచ్చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో శాలువతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యూబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో నేను చేసిన సేవలు గుర్తించి నాకు ఈ పదవి రావడం చాలా సంతోషకరంగా ఉందని కష్టపడ్డ కార్యకర్తలకు ఏఐసీసీ మీనాక్షి నటరాజ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు దక్కుతుంది అనడానికి నా జిల్లా అధ్యక్ష పదవిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఎండీ జావీద్,ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏకాబ్ర చారి,ఖయ్యూం,సోహెల్,ఎస్సార్ నగర్ మాజీ అధ్యక్షుడు పల్లకొండ చందు,ఎండి యూసుఫ్,ఎండీ ముక్తార్,నల్ల మహేష్,కాశెట్టి కమలాకర్,బండ్ల సురేందర్,దస్రు నాయక్,వడ్లకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి సేవ చేస్తా.. గెలిపించండి: శేరిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చీర మౌనిక శ్రీనివాస్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): గ్రామానికి సేవ చేస్తా గెలిపించండి అని శేరిగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి చీర మౌనిక శ్రీనివాస్ అన్నారు. బుధవారం రెండవ విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని ప్రజా సేవ చేసే అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ గా గెలిపించి గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. గ్రామంలో మద్దతు ధరలతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం తో పాటు ర్యాలీ నిర్వహించారు ఓటర్ల వద్దకు వెళ్లి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఆలోచించి ఓటు వేయాలని ఓటర్లను వేడుకున్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లి ఆదర్శంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు మహిళలతో కలిసి గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఆదరించి గెలిపిస్తే గ్రామాభివృద్ధికి పాల్పడతానన్నారు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానన్నారు ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలని చీర మౌనిక శ్రీనివాస్ కోరారు.

## ఆలోచించి సరైన అభ్యర్థికి ఓటు వేయండి: గోపులారం గ్రామ పంచాయితీ అభ్యర్థి పొడువు నాగమణి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): ఆలోచించి సరైన అభ్యర్థికి ఓటు వేయండి అని గోపులారం గ్రామ పంచాయితీ అభ్యర్థి పొడువు నాగమణి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మద్దతు దారులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి చేసే వారికి అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజా సేవే లక్ష్యంగా మీలో ఒకరిగా ముందుకు వస్తున్న ఓటు వేసి గెలిపించాలని తన అనుచరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలుస్తూ ప్రజాసేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. మీ అందరిలో ఒక మహిళగా నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ూా

## కార్మిక నేత ఆపద్బాంధవుడు.కౌశిక్ హరి జన్మదిన వేడుకలలో భాగంగ రోగులకు పండ్లు పంపిణీ చేసిన - కౌశిక్ హరి యువసేన





రామగుండం పట్టణం మన సాక్షి గొంతుక పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ పరిధిలోని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో కౌశిక్ హరి పుట్టినరోజు సందర్భంగా కౌశిక్ హరి యువసేన రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కార్మిక నేత ప్రజల నాయకుడు, టిఆర్ఎస్ పార్టీ అధినేత కౌశిక్ హరి పుట్టినరోజు సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, పుట్టినరోజు సందర్భంగా అతనిని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని, రాబోయే కాలంలో మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకునేలా దీవించాలని, తనని మనం అభిమానించి ఆదరించి, వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా చల్లగా ఉండాలని మనసారా కోరుకుందాం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌశిక్ హరి యువసేన మిత్రబృందం, తదితరులు పాల్గొన్నారు.

# మజ్లిస్ పార్టీకి స్వలాభం చేకూర్చడం కోసమే మున్సిపాలిటీల విస్తరణ..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 10 హైదరాబాద్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, కీలక గ్రామ పంచాయతీలను జోడించి జిహెచ్ఎంసీని విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ విస్తరణతో జీహెచ్ఎంసీ విస్తీర్ణం దాదాపు 2 వేల చదరపు కిలోమీటర్లకు పెరిగి, మొత్తం 3 వందల వార్డులుగా పునర్విభజన జరుగుతుంది.భారతీయ జనతా పార్టీ ఈ నిర్ణయాన్ని గతంలోనూ, ఇప్పటికీ వ్యతిరేకిస్తోంది. ఈ విస్తరణ వెనుక నిజమైన ఉద్దేశం ప్రజా ప్రయోజనం కాదు–రాజకీయ స్వలాభం, మజ్లిస్ పార్టీకి ప్రత్యేక ప్రయోజనం కల్పించడం కోసమేనని తెలుస్తోంది. అని బిజెపి అధ్యక్షుడు రామ్ చందర్ రావు అన్నారు.69 లక్షల ఓటర్లు ఉన్న జీహెచ్ఎంసీని అకస్మాత్తుగా కోటి 69 లక్షల జనాభా స్థాయికి తీసుకువచ్చి, హైదరాబాద్‌ను దేశంలోనే అతిపెద్ద నగరంగా మార్చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తోంది.కానీ నిజానికి–ఇప్పటికే జీహెచ్ఎంసీలోని అనేక వార్డుల్లో రోడ్లు సరిగా లేవు.మౌలిక వసతులు లేవు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకముందే, విస్తరణ పేరిట మరిన్ని ప్రాంతాలను చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం అన్యాయం. అని ఆయన అన్నారు.ఇంతటితో ఆగకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములను పెద్ద ఎత్తున ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా తీసుకోవాలనుకోవడం మరో పెద్ద అన్యాయం. దీనిపై బిజెపి ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేసింది. అని ఆయన అన్నారు.ప్రజల అభిప్రాయాలు వినాలని, హియరింగ్స్ నిర్వహించాలని, పబ్లిక్ డొమైన్‌లో పూర్తి వివరాలు ఉంచాలని డిమాండ్ చేశాం. కొత్త జిహెచ్ఎంసీ విస్తరణలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలపై పన్నులు పెరుగుతాయి. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు, నీటి సరఫరా, విద్యుత్ వంటి అవసరమైన మౌలిక సౌకర్యాలు కూడా సరిగ్గా లేవు. అంతేకాదు.. సామాన్య రైతుల భూములు ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా మారే ప్రమాదం ఉంది.హైదరాబాద్ ఒక గొప్ప నగరంగా ఎదగడం అనేది గర్వకారణంగా భావిస్తాం. కానీ ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా, ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించకుండా, పబ్లిక్ డొమైన్‌లో వివరాలు షేర్ చేయకుండా ప్రభుత్వం ఈ జీహెచ్ఎంసీ విస్తరణ నిర్ణయం తీసుకోవడం పూర్తిగా తప్పుడు పద్ధతి.కొత్తగా ప్రతిపాదించిన 300 వార్డుల విభజనలో స్పష్టంగా రాజకీయ ప్రయోజనం దాగి ఉంది. విస్తరణను మూడు భాగాలుగా చేస్తూ.. ప్రత్యేకంగా మజ్లిస్ పార్టీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు వచ్చేలా ప్లాన్ చేస్తూ.. రాజకీయ ప్రయోజనం కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. కొత్తగా జిహెచ్ఎంసీలో చేర్చబడే ప్రాంతాల ప్రజలు ప్రస్తుతం చెల్లిస్తున్న పన్నులతో పోలిస్తే దాదాపు రెట్టింపు మేరకు పన్నులు చెల్లించాల్సిన పరిస్థితి వస్తోంది. రోడ్లు, నీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు సరిపోకపోయినా పన్నులు మాత్రం నగర స్థాయిలో చెల్లించే పరిస్థితికి తీసుకెళ్లడం అన్యాయం.గతంలో ముఖ్యమంత్రి డల్లాస్ కు వెళ్లి పెట్టుబుడులు తీసుకొస్తామని చెప్పారు. డల్లాస్ నుంచి పెట్టుబడులు రాలేదు కాని.. ఇక్కడి ప్రజలను ఇబ్బందిపెడుతున్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి మున్సిపాలిటీల వరకు మొత్తం టాక్స్ సిస్టం ను మార్చుతూ, ప్రజలపై భారాన్ని భారీగా పెంచడం, పారదర్శకత లేకుండా నిర్ణయాలను తీసుకోవడం–ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.ఈ సందర్భంగా.. హైదరాబాద్ ప్రజలకు మేం విజ్ఞప్తి చేస్తున్నాం.కొత్తగా జిహెచ్ఎంసీలో చేర్చబడుతున్న ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరూ వారం రోజుల్లో తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తప్పనిసరిగా సమర్పించాలి. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ విస్తరణ–సాధారణ విస్తరణ కాదు. ఇది ప్రత్యేకంగా మజ్లిస్ పార్టీకి లబ్ధి చేకూర్చే కుట్ర. హైదరాబాద్ ప్రజలు ఈ రాజకీయ కుట్రను తిప్పికొట్టాలి.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా మజ్లిస్ కు రాజకీయ లబ్ధి చేకూర్చే మాదిరిగానే నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు అదే దారిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. మజ్లిస్ పార్టీ నాయకుల రాజకీయ భవిష్యత్తు బలపడేందుకు మాత్రమే తీసుకున్న నిర్ణయమిది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభల్లో మైబీ ముస్లిం అంటూ చేసిన వ్యాఖ్యల సంగతి అందరికీ తెలుసు. హైదరాబాద్‌ను మజ్లిస్ పార్టీ ఆధీనంలోకి నెట్టడం అన్యాయం అని ఆయన అన్నారు.ఇది హిందూ%–%ముస్లిం సమస్య కాదు. ఇది పూర్తిగా అభివృద్ధి వర్సెస్ అవినీతి–లోపభూయిష్ట పాలన మధ్య జరిగే పోరాటం. అందుకే నగర ప్రజలందరూ అభివృద్ధిని అడ్డుకునే శక్తులకు వ్యతిరేకంగా నిలబడాలి.అందుకే దీనిపై ప్రజలందరూ తప్పనిసరిగా అభ్యంతరాలు వ్యక్తం చేయాలి. మొన్ననే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ పేరుతో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఎప్పుడూ చెబుతారు.. దేశం ఎదగాలంటే, రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలని. ఆ ఆలోచనతో బిజెపి నుంచి కేంద్రమంత్రులు కూడా ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.5,50,000 కోట్ల పెట్టుబడులపై తీవ్రమైన సందేహాలు ఉన్నాయి. ఇందులో కంపెనీలను పరిశీలిస్తే డొల్ల కంపెనీలు కనపడుతున్నాయి.సర్కార్ వెల్లడించిన కంపెనీల జాబితా పరిశీలిస్తే– వాటిలో చాలా సంస్థలకు దేశవ్యాప్తంగా ఎలాంటి గుర్తింపు లేదు. కొన్ని గతంలోనే బ్లాక్‌లిస్ట్ చేయబడిన కంపెనీలు. మరికొన్ని సంస్థలు తమకు ఉన్న మూలధనాన్ని కూడా సమర్థించుకోలేని స్థితిలో ఉన్నాయి.ఇలాంటి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని, తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను అతిశయోక్తిగా చూపించడం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య తప్ప మరొకటి కాదు.ఇంత భారీ సమ్మిట్ నిర్వహించి కూడా వాస్తవంగా ఎంత పెట్టుబడి వచ్చింది? ఏ కంపెనీ నిజంగా ఎంత ఇన్వెస్ట్ చేస్తోంది? ఆయా కంపెనీల చరిత్రను బయటపెట్టాలి. వీటిపట్ల ప్రభుత్వం నుంచి ఒక్క సరైన సమాధానం ఇవ్వడం లేదు. పారదర్శకత పూర్తిగా గల్లంతైంది.కాబట్టి, తెలంగాణ ప్రజలను మోసపర్చడానికి ప్రయత్నించవద్దు. ఎన్ని కంపెనీలతో అసలు ఒప్పందాలు జరిగాయి, వాటి విలువ ఎంత, అవి నమ్మదగిన సంస్థలేనా కాదా. అనేది రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. అని ఆయన అన్నారు.గ్లోబల్ సమ్మిట్ అని పేరు పెట్టడం కాదు.. పెట్టుబడులు రావాలి. ప్రచార కార్యక్రమాలు కాదు–ప్రజలకు ప్రయోజనం చేకూరే నిజమైన అభివృద్ధి జరగాలి.మన విద్యార్థులకు, యువతకు ఉద్యోగాలు రావాలంటే నిజమైన కంపెనీలు, నమ్మదగిన పెట్టుబడులు అవసరం. కానీ ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న పని ఏమిటి ఎక్కడో ఉన్న డొల్ల కంపెనీలతో, తనవాళ్లతో, బంధువులతో కలిసి ఒప్పందాలు కుదుర్చుకుని రూ. 5.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది.భారతీయ జనతా పార్టీకి రాజకీయాలు ముఖ్యం కాదు– ప్రజల అభివృద్ధి ముఖ్యం. భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ పాజిటివ్ పాలిటిక్స్, ప్రగతిని తీసుకొచ్చే రాజకీయాలు మీదే నిలుస్తుంది. కానీ కాంగ్రెస్ మాత్రం%ొా% కమ్యూనల్, ప్రజలను విభజించే రాజకీయాలు చేస్తూ, అభివృద్ధి నుండి దృష్టి మళ్లిస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గ్లోబల్ సమ్మిట్‌లో పేర్లు చెప్పిన కంపెనీల పూర్తివివరాలు పారదర్శకంగా బయటపెట్టాలి. ఆ కంపెనీల చరిత్ర ఏమిటి వాటి మూలధనం ఎంత అవి బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న సంస్థలా ప్రజల ముందు నిజాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్‌ను ప్రపంచంలోనే పెద్ద నగరమని చెబుతున్నారు%ొా% కానీ ఇటువంటి నకిలీ కంపెనీలతో ఒప్పందాలు చేస్తే హైదరాబాద్ ప్రపంచంలోనే పెద్ద మోసానికి గురైన నగరం అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన గురించి మాట్లాడటం చూస్తుంటే.. ఆ విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి బట్టబయలవుతోంది.గతంలోనే జవహర్‌లాల్ నెహ్రూ గారు స్వయంగా పార్లమెంట్‌లో కులగణనకి వ్యతిరేకమని స్పష్టంగా చెప్పిన విషయం రికార్డుల్లో ఉంది. 1931 లో బ్రిటీష్ ప్రభుత్వం చేసిన కులగణన తర్వాత.. స్వాతంత్ర్య భారతంలో దాదాపు 60 సంవత్సరాలు కాంగ్రెస్ పాలన కొనసాగింది. ఆ సమయంలో ఒక్కరోజు కూడా కులగణన అవసరం గురించి కాంగ్రెస్ ఆలోచించలేదు.1980లో మండల్ కమిషన్‌ను కూడా కాంగ్రెస్ వ్యతిరేకించింది. సామాజిక న్యాయం, సమానత్వం, వెనుకబడిన వర్గాల డేటా గురించి నిజంగా శ్రద్ధ ఉంటే.. అప్పుడు ఎందుకు వ్యతిరేకించారు అని ఆయన ప్రశ్నించారు.మన్మోహన్ సింగ్ కూడా సోషల్ ఎకనామిక్ క్యాస్ట్ సెన్సస్ చేస్తామని చెప్పి–చివరికి దాన్ని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌కు పంపి ఫైల్‌ను నిలిపేశారు. 5,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి చేసిన సర్వే రిపోర్టును ప్రజల ముందు ఉంచలేదు.2026 నుంచి దేశంలో కులగణన జరుగుతోంది అంటే%ొా% అందుకు ఒక్కటే కారణం ప్రధాని నరేంద్ర మోదీ గారి చిత్తశుద్ధి, సంకల్పం. కాంగ్రెస్ లాంటి పార్టీలు సమాజాన్ని విడగొట్టే రాజకీయాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. అందుకే కాంగ్రెస్ మాటలను ప్రజలు వినరు.1931 తర్వాత దేశంలో కులగణన పూర్తిగా ఆగిపోయింది. అప్పటి నుంచి దశాబ్దాల పాటు కాంగ్రెస్ పాలించింది–కానీ ఒక్కరోజైనా ఆ దిశగా అడుగు వేయలేదు. కానీ ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు రాజ్యాంగబద్ధంగా కులగణన చేస్తామని పారదర్శకంగా ప్రకటించారు. దాంతో కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా అనేక వివరాలు తెలుసుకునే అవకాశం వస్తుంది.ఏ వర్గానికి పథకాలు నిజంగా చేరుతున్నాయి? ఇంకా ఎవరికి మద్దతు లభించాలి? ఎంతమంది వెనుకబడిన వర్గాలకు ఇంకా సహాయం అవసరమవుతోంది? సమాజానికి నేరుగా ఉపయోగపడే, వాస్తవ పరిస్థితులు బయటపడే కులగణన ఇది.మోదీ ప్రభుత్వం చేస్తున్న కులగణన– సామాజిక–ఆర్థిక పురోగతికోసం. కానీ కాంగ్రెస్ పార్టీ కులగణన అంటే సామాజిక న్యాయం కాదు – పూర్తిగా రాజకీయ లాభం కోసం మాత్రమే.గ్లోబల్ సమిట్ పేరుతో గోబెల్స్ ప్రచారం చేశారూ ఇప్పుడు మళ్లీ ఇదే గోబెల్స్ ప్రచారం కులగణన మీద చేస్తున్నారు.జిహెచ్ఎంసీ విస్తరణపై కూడా కాంగ్రెస్ గొప్పలకు పోయి ప్రచారం చేసుకోవడం.. కేవలం పబ్లిసిటీ కోసం నిర్ణయాలేనని ప్రజలకు అర్థమవుతోంది.కాంగ్రెస్ అంటే విభజన రాజకీయాలు, కాంగ్రెస్ అంటే కమిషన్స్, కాంగ్రెస్ అంటే కాంట్రాక్ట్స్ అన్న భావన ప్రజల్లో కలుగుతుంది.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజలకు నిజమైన న్యాయం జరిగేలా పరిపాలన కొనసాగించాలి. రాజకీయ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోవడం తగదని వారు అన్నారు.ఈ సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.గౌతం రావు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక రెడ్డి బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చూపిస్తా:

## గోపులారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి తంగడిపల్లి రవీందర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): గోపులారం గ్రామ పంచాయతీ సమస్యలను ఒంటి చేత్తో పరిష్కరించి అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి తంగడి పల్లి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం తాజా మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని రవీందర్ రెడ్డి తెలిపారు. ఆయన మద్దతు దారులతో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలను పరిష్కరిస్తానన్నారు ప్రజల కోసం పనిచేసే నాయకులనే ఎన్నుకోవాలన్నారు.ప్రజలందరూ ఆదరించి గెలిపిస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఆయన పేర్కొన్నారు. గెలిపిస్తే అభివృద్ధికి పాటు పడతానన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజల మనిషిగా వస్తున్నానని ఆశీర్వదించాలని కోరారు. గ్రామ అభివృద్ధి ప్రజాసేవి లక్ష్యంగా మీలో ఒకడిగా ముందుకు వస్తున్న.. ఫుట్ బాల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలను కలుస్తూ ప్రజాసేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. మీలో ఒకడిగా నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, గ్రామస్తుల ముందు హామీ ఇచ్చారు.



## ఎస్ ఎస్, లెనిన్ క్లబ్ వారి "రైమాండ్ " షాపును

## ప్రారంభించిన, డాక్టర్ :యం ఎల్ ఏ.







సత్తుపల్లి,డిసెంబర్ 9,మన సాక్షి న్యూస్ సత్తుపల్లి పట్టణం.మెయిన్ రోడ్ నందు. ఎస్ ఎస్, లెనిన్ క్లబ్ వారి "రైమాండ్ " షాపును ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ కి శుభాకాంక్షలు

## తెలియజేసిననల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ.





మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ మిర్యాలగూడ నందుస్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో భాగంగా నాగార్జునసాగర్ యోజకవర్గం.అనుముల మండలం, నాయుడుపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన. దుండిగల జయమ్మ రవి ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంగాక్యాంప్ ఆఫీసులో దుండిగల జయమ్మ రవి ని శాలువాతో ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేసిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఈ కార్యక్రమంలోగ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీర్రాజు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగ్యా నాయక్,దుండిగల శ్రీను,రవీందర్,బాలాజీ, రహీమ్,జగన్, వెంకటేష్, ఆర్.చెన్న మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన

## సర్పంచ్ అభ్యర్థి దోమల రాధిక-లింగరాజ్



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండలంలో వర్ధన్నపేట శాసనసభ్యులు,విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఐనవోలు మండలంలోని ముల్కల గూడెం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు,46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ ని ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్ ఇన్చార్జిలుగా నియమించిన క్రమంలో ఉదయం 8 గంటల నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ముల్కల గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి దోమల రాధిక- లింగరాజ్ కత్తెర గుర్తుతో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు జున్ను ఐలయ్య,జక్కుల రమేష్,సకినాల భాస్కర్,చీమల కుమార్,ఎండిగమల్లయ్య ,జెట్టి సదానందం,శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నాయకులు పసునూరి ప్రశాంత్,పుల్ల అనిల్,గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళలు,కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రచారంలో పాల్గొనడం జరిగింది.



# ఐనవోలు గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గడ్డం రఘు వంశీ గౌడ్

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గడ్డం రఘు వంశి గౌడ్ అన్నారు.విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తినని అన్నారు. గత 10 సంవత్సరాల లో బిఆర్ఎస్ పార్టీ ప్రజల మన్నలు పొందింది.గ్రామాలలో మా బిఆర్ఎస్ స్వర్ణయుగం చేసింది.మిషన్ కాకతీయ ఇంటింటి నీరు,రైతుబంధు,కళ్యాణ లక్ష్మి,బిసి బందు,దళిత బంధు పథకాలు ప్రవేశపెట్టి ప్రజల దీవెనలు ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.నేటి అధికార ప్రభుత్వం గ్రామాలను చిమ్మటి చీకటి చేస్తూ శుద్ధ అధికారాలు చేసింది. కార్మికుల జీతాలు లోపించి ప్రజలకు విష జ్వరం లోపించి ప్రభుత్వ స్కూల్లో మూతపడే దిశగా ఉంది ప్రైవేట్ స్కూల్ లకు అందలమెక్కిస్తున్నారు.గ్రామాలలో గ్రామంలోని సమస్యలను గుర్తించి ప్రభుత్వంపై పోరాటం చేసి గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు.యువకునిగా విద్యావంతునిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనుభవంతో మా గ్రామ అభివృద్ధి కోసం ఉద్యోగం వదిలి వచ్చాను.గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో విప్లవ పార్టీ అభ్యర్థులను గెలిపించండి



రామగుండం పట్టణం. మన సాక్షి గొంతుపెద్దంపేటలో సర్పంచ్ గా తుళ్ళ రాజేష్ ను గెలిపించి విప్లవ ఉద్యమాన్ని బలపరచండి ప్రచారంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ ఎం ఎల్.మాస్ లైన్ ప్రజాపంథా, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి కామ్రేడ్ తూళ్ల రాజేష్ గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ ఎన్నికల ప్రచారంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, సర్పంచ్ అభ్యర్థి కామ్రేడ్ తూళ్ల రాజేష్ పాల్గొని మాట్లాడుతూ పెద్దంపేట గడ్డ విప్లవాలకు కేంద్రం. విప్లవ పార్టీ నాయకత్వంలో ఈ గ్రామం రెండు సార్లు ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుని సైతం గెలుచుకున్నది. నీతికి నిజాయితీకి, డబ్బుకు మధ్యానికి జరుగుతున్న ఈ ఎన్నికల్లో పెద్దంపేట గ్రామ ప్రజలంతా అత్యంత చైతన్యాన్ని ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు. విప్లవ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ఈ ప్రాంతయితీగా పనిచేసే విప్లవ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉన్నది. పెద్దంపేట గ్రామం మరింతగా అభివృద్ధి చెందాలంటే విప్లవ పార్టీ అవసరం ఎంతైనా ఉన్నది. విప్లవ పార్టీ అభ్యర్థి సర్పంచిగా గెలుపొందితే ఈ గ్రామం అభివృద్ధి దిశలో ప్రయాణిస్తుంది. గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న సర్పంచ్ అభ్యర్థి రాజేష్ ను చైతన్యవంతమైన పెద్దంపేట ప్రజలంతా గెలిపించాలని విప్లవోద్యమానికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ ఎన్నికల ప్రచారంలో వార్డు అభ్యర్థులు తూళ్ల శంకర్, నస్పూరి లక్ష్మి, పెంద్యాల ఓదెలు, మార్త రాములు, ఆడెపు శంకర్, పార్టీ జిల్లా నాయకులు ఈసంపల్లి రాజేందర్, గొల్లపల్లి చంద్రయ్య, పుల్లూరి నాగభూషణం, ఇనుగాల రాజేశ్వర్, మార్త రాధ, అరుణోదయ నాయకులు రామస్వామి తదితరులు పాల్గొన్నారు



# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి- రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిరియల్ : పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈరోజు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా తాండూరు మండలంలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేసిన అనంతరం తాండూర్ మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల పాలనలో గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా గ్రామాల అభివృద్ధికి అడ్డుకుంది అని అన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుంది తప్ప గ్రామాల అభివృద్ధికి కాదని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లను గెలిపించి కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలని మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు కలిపిస్తామని చెప్పి తీరా ఎన్నికల వచ్చాక మంచిర్యాల జిల్లాలో కేవలం 7 శాతం బీసీలకు కేటాయించి బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.

# నాకా బందీ తనిఖీల్లో 173 వాహనాలు సీజ్: వరంగల్ సి పి సన్ ప్రీత్ సింగ్




మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా 57 ముఖ్యమైన ప్రాంతల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9గంటల పోలీసులు నిర్వహించిన నాకా బందీ తనిఖీల్లో పోలీసులు మొత్తం 8259 వాహనాలను తనిఖీ చేయగా ఎలాంటి పత్రాలు లేని 173 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.ఇందులో 9 కార్లు,158 ద్విచక్ర వాహనాలు,5 ఆటోలు,ఒక ట్రాక్టర్ సీజ్ చేయబడ్డాయి.అలాగే ఈ తనిఖీల్లో అక్రమ మద్యం సంబంధించి మొత్తం 7 కేసులు నమోదు చేసి ఒక లక్ష 18 వేల రూపాయల మద్యంతో పాటు మూడు లీటర్ల గూడంబా,లక్ష యాభై వేల రూపాయల నగదు,ఎలాంటి అనుమతులు లేకుండా వాహనంలో రవాణా చేస్తున్న 49వేల రూపాయల విలువ గల బాణాసంచా పోలీసులు స్వాధీనం చేసుకోగా,ట్రాఫిక్ పోలీసులు ఐదు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.వీటితో పాటు మడికొండ పోలీసులు భట్టుపల్లి గ్రామంలో తనిఖీల్లో మిస్సింగ్ కేసులో కనిపించకుండా పోయిన ఒక వ్యక్తిని పోలీసులు గుర్తించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు.

# గ్రామాభివృద్ధికి నిరంతర నిరంతర సేవకుడి గా పనిచేస్తా

## ఫుట్బాల్ గుర్తుపై ఓటేసి గెలిపించండి: సర్పంచ్అభ్యర్థి పొస్తం నారాయణ



జగిత్యాల జిల్లా డిసెంబర్ 10మన సాక్షి న్యూస్ ప్రతినిధిమీ వాడిని.మీలో ఒక్కడిని.మీ మధ్యే ఉంటూ ఆశీర్వదిస్తే గుంజపడుగు గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతానని, గ్రామ సర్పంచ్ అభ్యర్థి. పస్తం నారాయణ పేర్కొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఫుట్బాల్ గుర్తుపై ఓటువేసి గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి అందరి సహకారం తీసుకొని అభివృద్ధి చేస్థానని తెలిపారు. అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. గ్రామంలో సిసి రోడ్లు పూర్తి చేయడంతో పాటు,డ్రైనేజి సమస్యలను శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు పరిశు భ్రతపై దృష్టి పెట్టి ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దుతాన ని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులను గ్రామానికి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తూ వారి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళుతామ న్నారు. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా ముందుకు సాగుతా అన్నారు.గ్రామంలో, మీ అందరి సహాకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను గ్రామ పెద్దల సహకారం తీసుకొని అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలియజేశారు.



# గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా సప్న సాగర్ ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గ్రామాన్ని మండలం గా ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని మండలం గా ఏర్పాటు కు కృషిచేసి , మండలం కోసం మూడు ఎకరాల స్థలం విరాళంగా ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. గతంలో జడ్పిటిసిగా బాధ్యతలు నిర్వహించామని గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి పథంలో నడిపించాలో తమకు తెలుసునని ఈసారి తమను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో ముఖ్యంగా మంచినీటి ఇబ్బంది లేకుండా చేస్తామని మరియు అండర్ డ్రైనేజీ,సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.

# ఆదరించండి అభివృద్ధిచేసి చూపిస్తా

## ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించండి



జగిత్యాల జిల్లా డిసెంబర్ 10 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపెల్లి మండలం లోని ఆత్మకూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి అయినటువంటి అంతేనా వజ్రవ్వ, శివరాజం స్థానికుడిగా మంచి పట్టు ఉన్న వ్యక్తి అలాగే ఊరి యొక్క సమస్యలన్నీ కూడా తెలిసిన వ్యక్తి ప్రతి ఇంటికి వెళ్లి అందరిని పేరుపేరునా పిలిచే వ్యక్తి అలాంటి వ్యక్తి ఆత్మకూరు సర్పంచిగా గెలిస్తే ఆత్మకూరు గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుంది అని అక్కడి ప్రజలు ఆకాంక్ష సొంత ఊరును అభివృద్ధి చేయాలి అనే లక్ష్యంతో ఆత్మకూరు గ్రామపంచాయతీ లొ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా అంతేనా వజ్రవ్వ,శివరాజం పోటీ చేస్తున్నారు అంతేనా వజ్రవ్వ,శివరాజం మాట్లాడుతూ ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని మేము పుట్టిన ఊరికి ఏదైనా మంచి చేయాలనీ కోరికతో మీ ముందుకు వస్తున్నానని మా యొక్క లక్ష్యం మా ఉరి అభివృద్ధి అని దయచేసి నన్ను మీ యొక్క కుటుంబ సభ్యుడిగా భావిస్తూ ఆత్మకూరు గ్రామ ప్రజలు అందరు కూడా మాపై నమ్మకంతో నన్ను సర్పంచ్ గా గెలిపిస్తారని ఆశిస్తున్నా అని అన్నారు ఆత్మకూరు గ్రామ ప్రజలు అందరూ కూడా మీ అమూల్యమైన ఓటు ను ఉంగరం గుర్తుకు వేసి అత్యధిక మెజారిటి ఓట్లతో గెలిపించగలరని వారు కోరారు

# ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థి పగడాల పున్నమ్మ - సైదులు



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ గ్రామపంచాయతీ లో నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి (సాగర్) మండలం కేంద్రంలోని తిరుమలగిరి గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుమలగిరి గ్రామ ప్రజలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ పగడాల పున్నమ్మ సైదులు సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని తిరుమలగిరి ప్రజలను పగడాల పున్నమ్మ సైదులు కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించి తిరుమలగిరి గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు వద్ర వెంకట్ రెడ్డి-గంగాభవాని

# ఇంటింటికి ప్రచారంలో గంధ మల్ల ఆనంద్

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చనపేట గ్రామంలో గంధ మల్ల ఆనంద్ ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా మమ్మల్ని గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తారని గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని ప్రజలకు తెలియజేస్తున్నారు. ఒక్కసారి తనకు వచ్చిన లేడి పర్సు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. తన తండ్రి గంధ మల్ల ఇస్తారీ గతంలో సర్పంచిగా గ్రామానికి సేవలు చేసిన రోజులు గుర్తు చేశారు.



## ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థి పగడాల పున్నమ్మ

### సైదులు కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరిన మలిదశ ఉద్యమకారుడు



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల

నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ గ్రామపంచాయతీ లో నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి (సాగర్) మండలం కేంద్రంలోని తిరుమలగిరి గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుమలగిరి గ్రామ ప్రజలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ పగడాల పున్నమ్మ సైదులు  సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని తిరుమలగిరి ప్రజలను పగడాల పున్నమ్మ సైదులు  కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించి తిరుమలగిరి గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు వజ్ర వెంకట్ రెడ్డి-గంగాభవాని

## మొదటివిడత గ్రామపంచాయతీ ఎన్నికల డిఆర్సికేంద్రాల తనిఖీని ఉదయమే చేపట్టిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నల్గొండ జిల్లా  గట్టుప్పల్ మండల క్రేంద్రంలో ఏర్పాటు చేసిన డీఆర్సీ సెంటర్  ఆకస్మిక తనిఖీ.మొదటి విడత ఎన్నికలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులు, సిబ్బందికి ఆదేశం .ఎలాంటి పొరపట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయాలని ఆదేశం స్టాచ్యుటరీ,నాన్ స్టాట్యూటరీ పేపర్లతో పాటు,ఓటరు కంపార్ట్మెంట్ మెటీరియల్,ఇండెలిబుల్ ఇంకు బాటిల్లు తదితర సామాగ్రి  పై ఆరా.పిఓ డైరీని జాగ్రత్తగా రాయాలని పి ఓ లకు ఆదేశం. పోస్టల్ బ్యాలెట్, ఓటరు జాబితా అంశాలపై సూచనలు టీ పోల్ లో ఇబ్బంది రాకుండా నివేదికలు అప్ లోడ్ చేయాలని సూచన. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ తో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నం అయితే తన దృష్టికి తేవాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ తో  పాటు ఉన్న జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,చండూరు ఆర్డీవో శ్రీదేవి